60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

# జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 22
2-6-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

# ఆంధ్రలో కర్ణాటక పరిణామాలు?

## సగంమందికే టిక్కెట్ల విధానంపై దేశం ఎమ్మెల్యేల తిరుగుబాటు?

జనతాదళ్ ప్రభుత్వాన్ని పతనంచేసిన కర్ణాటక రాజకీయ పరిణామాలు ఆంధ్రలోనూ కలిగించే ప్రమాదముందా! అత్యంత ఘనంగా, పార్టీపై తనకున్న పట్టును ప్రదర్శించే విధంగా ఎన్టీ రామారావు తెలుగుదేశం మినీమహానాడు జరిపిన వారం దినాల్లో ఈ ప్రశ్న వేయడమంటే విడ్డూరంగానే కన్పించవచ్చు కాని ఈ ప్రశ్నకు అదే మహానాడు కారణం అనడం నిజం.

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో 50 శాతంమంది పాతవారికే తిరిగి టిక్కెట్ల అవకాశమని ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు చేసిన ప్రకటన తెలుగుదేశం ఎమ్మెల్యేలలో రేకెత్తించిన కలవరం, అలజడే ఈ ప్రశ్నకు కారణం. రేపటి ఎన్నికలలో అధికభాగం ఎమ్మెల్యేలకు టిక్కెట్లు రాకపోవచ్చునన్న అభిప్రాయం తెలుగుదేశం వర్గాలలో చాలాకాలంనుంచేవుంది. ఆ వదంతులను ఇప్పుడు స్వయానా ముఖ్యమంత్రే ధృవీకరించారు. 50 శాతంమంది పాతవారికని ప్రకటించడంలో ఆయన పెద్ద రాజకీయ చతురతే ప్రదర్శించారు. సగంమంది అంటే ఎవరో చెప్పకపోవడం వల్ల, ఆ సగంలో తాము వుంటామన్న ఆశతో ఎమ్మెల్యేలు ఎటూ కదలరని; సగం మంది కొత్తవారనేసరికి పార్టీలో టిక్కెట్లపై ఆశవున్న అన్నివర్గాల అన్ని స్థాయిల నాయకులూ పార్టీని అంటిపెట్టుకొనివుంటారని ఎన్. టి. ఆర్. భావించినట్లున్నారు.

కొత్తవారి సంగతేమోగాని, పాతవారి విషయంలో మాత్రం ఆయన అంచనా ఫలించేట్లులేదు. టిక్కెట్లకు అనర్హులుగా పరిగణించే సగం మందిలో తాముంటామేమోనన్న భయం, దిగులు ప్రతివారిలోనూ గూడుగట్టుకుంటున్నాయి. తెలుగుదేశం పార్టీలో మొదటినుంచి ఒక చిక్కువుంది. ఏ వైఖరిలో ప్రవర్తిస్తే ముఖ్యమంత్రి ప్రీతిచెందుతారో ఎవరూ కనిపెట్టలేక పోవడమే ఆ సమస్య. ఈ కిటుకును అల్లుళ్ళిద్దరూకూడా కనిపెట్టలేకపోయారు. ఎన్టీరామారావు ఎప్పుడు ఎవర్ని ఎందుకు చేరదీస్తారో, ఎప్పుడు ఎవర్ని ఎందుకు దూరంగా పెడతారో పరమాత్మునికికూడా తెలియదు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటే పెరిగిపోతున్నారని తోక కత్తిరిస్తారు; మనకెందుకులే అని పట్టీపట్టనట్లుంటే కన్నెర్రచేస్తారు.

> **హైదరాబాదు వృత్తాంతం**

నాదెండ్ల భాస్కరరావు ప్రహసనంలో నిజాయితీగా ఎన్టీఆర్ ప్రక్కన నిలబడిన వారిలోకూడా కొందరికి టిక్కెట్లు రాకపోవడాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు.

ఇంతటి చపలచిత్త నాయకుడ్ని నమ్ముకుని, ఆఖరువరకు ఎదురుచూసి, అప్పుడు టిక్కెట్ రాకుంటే నోట్లో వ్రేలేసుకోవాల్సిందేనని అందరి భయం. అప్పటివరకు ఆగి, ఆ దృశ్యం పరిశీలించుకునే కంటే ఇప్పటినుంచే తగువైన దారులు వెతుక్కోవడం మంచిదనే అభిప్రాయం ఎమ్మెల్యేలలో ప్రబలుతున్నది.

ఆ దారులు ఏమిటన్నదే ప్రశ్న. తెలుగుదేశం నుంచి ఇటీవలే బయటపడిన జానారెడ్డి, కె ఇ కృష్ణమూర్తి తదితరులు

—తరువాయి 7 వ పేజీలో


# విద్యాభారతి



ఉమెన్స్ కాలేజి - బారకాసు, బాలుర రెసిడెన్షియల్ కళాశాల, పబ్లిక్ స్కూల్ – మూలపేట,
మూలాపేట; సెంట్రల్ స్కూల్స్ - మూలాపేట, బారకాసు, లక్ష్మీపురం, హౌసింగ్‌బోర్డు కాలనీ.

ఈ సం॥ S. S. C. పబ్లిక్ పరీక్షలో మా విద్యార్థులు సాధించిన ఘనవిజయం.

| | |
|---|---|
| ఉత్తీర్ణత (హిందీ మినహా) | 100% |
| హాస్టలు విద్యార్థులు ఫస్ట్‌క్లాసులు | 100% |
| గణితము, సైన్సులో 80% దాటినవారు | 50% |
| ,, ,, 70% నుంచి 80% వచ్చినవారు | 25% |

- L. K. G. నుండి 5 వ తరగతివరకు సి. బి. ఎస్. ఇ. సిలబస్
- ప్రతి తరగతిలో విద్యార్థుల స్థాయినిబట్టి వేరువేరు సెక్షన్లుకలవు.
- 8 వ తరగతినుండి ఏ. పి. స్టేట్ గవర్నమెంట్‌వారు నిర్వహించు కామన్ ఎగ్జామినేషన్స్ వ్రాయించబడును.
- సంగీతము, నృత్యము, యోగాసనములు, క్రీడాపోటీలు మొదలగు వానిలో ప్రత్యేకశిక్షణ యివ్వబడును.
- L. K. G., U. K. G. తరగతులకు మాంటిస్సోరి పద్ధతులలో శిక్షణపొందిన ఉపాధ్యాయినులతో ప్రత్యేక బోధన.

ఈ విద్యాసంవత్సరంలో మేము జూనియర్ ఇంటర్ మరియు 6 నుండి 10 వ తరగతివరకు తెలుగుమీడియం సెక్షనులు ప్రారంభించినాము

**మెరిట్ స్కాలర్‌షిప్‌లు**

మా కళాశాలలో జూనియర్ ఇంటర్ చేరువారికి S. S. C. లో 450 కు పైగా లేదా గణితము, సైన్సులలో 75% దాటినవారికి మెరిట్ స్కాలర్‌షిప్‌లు యివ్వబడును.

- జూనియర్ ఇంటర్ క్లాసులు ప్రారంభం: 5-6-89
- బాలుర విభాగం - మూలాపేట
- బాలికల విభాగం - బారకాసు

హాస్టలు వసతులుకూడా కలవు.

- I I T ఎంట్రన్స్ మరియు EAMCET కు స్పెషల్ కోచింగ్.

అడ్మిషన్లు జరుగుచున్నవి. సీట్లు పరిమితము.

అడ్మిషన్ల వివరములకు బారకాసులోని మా ఆఫీసునందు సంప్రదించండి. ఫోన్: 5580

కె. పెంచలయ్య B. A., B. Ed.,
కరెస్పాండెంటు

టి. వి. రావు B.E., A. M. I. M. A.
చేర్మన్.

# ఇద్దరిమధ్య ఏమొచ్చిందో- ఉప్పు నిప్పు స్నేహమైంది!

జిల్లా రాజకీయాలలో ఒక టి న్న ర, రెండు సంవత్సరాలనుంచి అపూర్వ సహో దరులవలె మెలిగిన, జంట కవులవలె తిరి గిన నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాదాసు గంగాధరంగారలు ఎందువల్లో ఎడముఖం, పెడముఖం అయిపోయినట్లున్నారు. తుమ్మ బంక మాదిరి, తెల్లపెహానిన్ని తలపిస్తూ వుండిన వారిద్దరి రాజకీయ అనుబంధం హఠాత్తుగావిచ్ఛిన్నమైపోయినట్లుంది.

శ్రీనివాసులురెడ్డి మంత్రి అయిననాటి నుంచి గంగాధరం ఆయన్ని అంటిపెట్టు కునే వున్నారు. తెలుగుదేశంనుంచి బయట పడే సమయానికి ఆ సా న్ని హి త్యం మరింత ముదుడుపాకంలో పడింది. శ్రీని వాసులురెడ్డి పార్టీ వదలిపెట్టడానికిగం అనే కానేక కారణాలలో గంగాధరం బహిష్క రణా ఒకటన్నది ఎవరైనా అంగీకరించా ల్సిన వాస్తవమే. గంగాధరాన్ని ఎన్టీ రామారావు చాలా అవమానకరమైన రీతిలో పార్టీనుంచి గెంటేశారు. ఆ హి ష్క ర ణ చంద్రబాబునాయుడుకుకూడా ముందుగా తెలియకుండా జరగడంతో ఎవరికి తోచిన కారణాలు వారు చెప్పుకునే పరిస్థితి ఏర్ప డింది. చంద్రబాబునాయుడు శ్రీమతి అత్మ రనపై అల్లుళ్ళ ''మందిరాలో'' పెట్టడం కోసం, గంగాధరాన్ని దూరం చేశారన్న వాదనా విన్పించింది.

వ్యక్తిగత కారణాలనే విషయం తెలిసి కూడాగంగాధరంకు పార్టీలో పునఃప్రవేశం కల్పించడంకోసం శ్రీనివాసులురెడ్డి గట్టి ప్రయత్నంచేశారు. తన శ్రీమతిచేత కూడా సిఫార్సుచేయించారు. అదీ ఫ లిం చ క పోవడంతో ఎన్టీ ఆర్ పై దండయాత్ర ప్రారంభించారు; నోటికొచ్చినట్లు తిట్టారు; పార్టీనుంచి గెంటించుకొని బయటపడ్డారు.

అప్పటినుంచే వీరిద్దరిమధ్య తుమ్మబంక వంటి అనుబంధం ఏర్పడటం; శీనయ్యచేసిన పున్నాలన్నీ- ''గంగాధరయ్యతో'' చెప్పకుండా ఏపనీచేయలేదు శ్రీనివాసులురెడ్డి.

> కప్పు సాసర్లవలె
> కలిసివుండిన
> శ్రీనివాసులురెడ్డి
> గంగాధరంలు
> ఎడముఖం
> పెడముఖంగా
> తయారయ్యారు!

ఆయన ప్రక్కన లేకుండా హైదరాబాదు నుంచి కాలు బయటపెట్టలేదు. శీనయ్యచేసిన ఖజానా గంగాధరం చేతిలో వుండేది; ఢిల్లీ రాయబారాలన్నీ గంగాధరమే చేసేవాడు. శరీరాలు వేరైనా ఇద్దరిరాజకీయమూ ఒకటి గానే నడిచిందని చాన్నాళ్ళు.

అయితే ఇప్పుడా పరిస్థితిలేదు. శ్రీనివా సులురెడ్డి కాంగ్రెస్ తీర్థం స్వీకరించిన ఈ రెండు నెలలో ఐదారుసార్లు నెల్లూరుకు వస్తే, ఒక్కసారైనా గంగాధరం వెంటరా లేదు. ఇదివరకు తారక మంత్రంగా జపి స్తుండిన 'గంగాధరయ్య నామం, పారపా టునకూడా నోటినుంచి రాకుండా జాగ్రత్త పడుతున్నారు.

దామిద్దరిపై ఎవరో దుండగులు నెల్లూరు గోడంపైరాసిన వ్యాఖ్యలను ఖండించే విషయంలోనూ శ్రీనివాసులురెడ్డి చాలా జాగ్రత్తగా వ్యవహరించారు. ఆ గోడం మీద రాసిన రిరుదులు నాశికావు అని మాత్రమే అన్నారాయన. అంటే గంగా ధరానికి అవి అన్వయిస్తా యనుకున్నా ఆయనకు అభ్యంతరం లేదన్నమాటే కదా! స్నేహధర్మం పాటించి వుంటే తనను, గంగాధరాన్ని కలిపి చేసిన దూషణలను, కలిపే ఖండించాలి; రాజుగారి చిన్నభార్య శీలవతి అనే పద్ధతిలో మాట్లాడితే, పెద్ద భార్య గతేమికాను పాపం!

రత్నకుమారి సభలోకూడా గంగాధరం గైర్హాజరు గమనించదగిన విషయం. ఆమెను నెల్లూరుకు పిలిపించేదే గంగాధర్ అట. పిల్చినవాడు ముఖంచాటేస్తే, శ్రీని వాసులురెడ్డి మరానాగా వేదికెక్కాడు.

మీఇద్దరిమధ్య పొరపొచ్చాలకు కారణ మేమిటని గంగాధరాన్ని అడిగితే మాటదా టేశాడాయన.''నేనిప్పుడుచెన్నారెడ్డికిఅంత రంగికుడ్ని; ఆయన ప్రక్కనే వుంటు న్నాను; ఆయన పనులన్నీ చూస్తున్నాను; అందువల్ల నెల్లూరుకు రావడానికి తీరిక లేదు'' అంటాడు. నెల్లూరులో మూడవ వర్గం తయారుచేయడానికి తెలుగుదేశంలో వున్నప్పుడే విఫలప్రయత్నంచేసిన గంగా ధర్; స్థానికంగా తనకంటూ కొంత బల ముందని నిరూపించుకోవడానికి తంటాలు పడే గంగాధర్ నెల్లూరుకు రావడానికి దారి లేదంటే నమ్ముతారు కాని, తీరిక లేదంటే నమ్మేదెవరు?

ఎంతవరకునిజమోకాని,తనవారసుడుగా తాను ముందుకు నెట్టున్న తనకుమారుడు ప్రసన్నకుమారరెడ్డి అభీష్టంమేరకే శ్రీని వాసులురెడ్డి, గంగాధరంను దూరంగాపెడు తున్నారని వినికిడి! తెలుగుదేశంలో తన

—తరువ 8వ పేజీలో

## "కవుల మనసు నొచ్చుకున్న..."

'రసిక్'

స్థలం, విశ్వవిద్యాలయ సభామందిరం;
సమయం, శుక్ల ఉగాది సాయంత్రం;
సందర్భం, పేరెన్నికగన్న ఓ లలిత కళాసంస్థ;
సభకు వచ్చినవారు
సంస్థ సభ్యులు, వారి కుటుంబాలు
పిలువని పేరంటంగా
నిర్వాహకుల ఔదార్యంకొద్దీ
చౌత్సుకవచ్చి, వెనుక కుర్చీలను
నింపివేసిన యువ ప్రేక్షక పటాలం

• • •

జరుగుతోంది కవిసమ్మేళనం, ఆ వెనుక
జరుగనున్నది చిత్ర ప్రముఖులకు సత్కారం
సంప్రదాయ బద్ధంగా కవి
సమ్మేళనం కొనసాగుతోంది
సాహిత్యం ఆలోచనామృతం గనుక
శ్రీర్థగా అలకింప యత్నిస్తున్నారు
నావంటివారు కొందరు
''అంగట్లో అన్నీవున్నా
అల్లునినోట్లో శని'' అన్నట్లుంది మాపని
మావెనుక చేరిన పటాలానికి
కవులక్కరలేదు, కవిత అక్కరలేదు
కవి ఏమి చెబుతున్నాడో విన్పించుకునే ఓర్పు
కలికానికయినా లేదు
''ఇక చాలు అపు, దూర్చో'' వంటి కేకలు,
ఈలల జోరు, చప్పట్ల హోరు-
కవితా పఠనానికీ, శ్రవణానికీ
అడుగడుగునా కడగండ్లే

• • •

ఈ పిలువని పేరంటాళ్ళ ఆర్భాటమంతా
కవి సమ్మేళన కార్యక్రమానికి
కుత్తుకనుత్తరించి
ఆ వెనుక జరుగవలసిన వారి
అభిమాన కార్యక్రమాన్ని సత్వరం
ఆరంభింప జేయడానికే
పిలుపందుకొని వచ్చిన పేరంటాండ్రు
దిక్కుతచ్చిపోయి కూచున్నారు
వేదికమీద కవుల విషయం
అడిగేమిటి తరమా వర్ణింపను?
కవిత్వం వ్రాసిన పాపానికి
వేదికనెక్కిన పాపానికి
ఆ కార్యక్రమానికి ఒప్పుకొన్న పాపానికి

—తరువ 10 వ పేజీలో


వడగాలికి జవాబు

యూని-కూల్ ఎయిర్ కూలర్



UNI-KOOL


•OLEFIN POLYMER BODY
10 Years Guarantee.
•AUE motor -1Year Guarantee.

Authorised dealers :

* Babu Electronics, Trunk Road, Nellore. Ph. 4212
* Happy Home, Trunk Road, Nellore. Ph. 3534
* Sridevi Agencies, Near Corporation Bank, Trunk Road, Nellore, Phone; 5994.
* Shahensa Electronics, Near Radha Theater, Subedarpet Road, Nellore, Phone: 5189 pp.
* Rama Electroclals, G. T. Road, Kavali Ph. 442.
* M/s Some Thing Special Pinakini Super Market Nellore Ph: 7405

ఇది మా ఛాలెంజ్! మీరీ ధరలో ఇంత మంచి జనరేటర్ కొనలేరు!!

SHRIRAM HONDA
PORTABLE GENSETS




| మోడల్ | అసలు ధర | ప్రత్యేక ధర |
| --- | --- | --- |
| EM 650 | రూ. 9000 | రూ. 8300 |
| EBK2000 | రూ. 16400 | రూ. 15500 |

డీలర్లు:
బాబు ఎలక్ట్రానిక్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు. ఫోన్: 4212

# జూనియర్ ఇంటర్ అడ్మిషన్ టెస్ట్ ఫలితాలు

**పూర్తి స్కాలర్‌షిప్పుకు అర్హులు (19 మంది)**

బాలురు: 1001 1006 1103 1108 1203 1801 2701
2601 2608 3301 4501 4701
బాలికలు: 1107 3308 3301 3502 4801 4802 5201

**సగము స్కాలర్‌షిప్పుకు అర్హులు (19 మంది)**

బాలురు: 1003 1004 1101 1104 1105 3604 4102
4103 4106 4109 4111 4804 5001
బాలికలు: 1110 1111 3607 3503 4103

**ప్రవేశమునకు అర్హులు (19 మంది)**

బాలురు: 1002 1006 1106 1201 3302 3308 3606
3809 4101 4104 4602 4603
బాలికలు: 1008 1109 3806 3608 4106 4107 4308

**Waiting List: (9 మంది)**

1302 2602 3601 3602 3604 4805 4601
4901 5202.

**క్లాసులు ప్రారంభం: 5_6_89**

అడ్మిషన్ టెస్ట్ వ్రాయలేకపోయినవారు, SSC లో గణితము, సైన్సులలో 60% దాటినవారు అడ్మిషన్లకొరకు సంప్రదించండి

## విద్యాభారతి

బారకాసు, నెల్లూరు ఫోన్: 5580


# నెల్లూరు చుట్టుపట్ల

## విలేఖకుడు

### రామానాయుడు జయంతి

జమీన్‌రైతు స్థాపక సంపాదకుడు స్వర్గీయ నెల్లూరు వెంకటరామానాయుడు గారి జయంతి జూన్ 3 తేది. ఆనవాయితీ ప్రకారం రేపే జయంతిసభ, జర్నలిస్టుకు అవార్డు ప్రదానం జరగాలి. అయితే ఈ



సంవత్సరంతో జమీన్‌రైతుకు అరవై యేళ్ళు పూర్తి అవుతాయి. అందువల్ల జయంతిసభను వజ్రోత్సవంతో కలిపి నిర్వహించాలని నిర్ణయించాము. తెలుగు జర్నలిజంలో అరవయ్యేళ్ల పాటు నిరాఘాటంగా నడిచి సజీవంగావున్న పత్రిక- ఆంధ్రపత్రిక తర్వాత జమీన్‌రైతే! వార పత్రికల విషయంచూస్తే జమీన్‌రైతుకు మాత్రమే ఆ అరుదైన గౌరవంలభిస్తుంది. చరిత్రాత్మకమైన ఈ అరవయ్యేళ్ళ పండుగను చిరస్మరణీయంగా వుండేటట్లు జరపాలని మా ఆశ, ఆకాంక్ష.

వజ్రోత్సవ స్థాయికి తగిన అతిథులు, అధ్యక్షులను ఆహ్వానించే ప్రయత్నం జరుగుతున్నది. ఈ సందర్భంగా జరిపే సభలో ప్రత్యేక పురస్కారాన్ని ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకులు శ్రీ నండూరి రామమోహనరావు స్వీకరిస్తారు.

మేము తలపెట్టిన ఈ బృహత్తర ప్రయత్నానికి జమీన్‌రైతు పాఠకులు, శ్రేయోభిలాషులనుంచి ఆశీర్వాదం, ఆదరణ ఆకాంక్షిస్తున్నాము.

### రామనారాయణరెడ్డి

రోడ్ల మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ఈరోజు (3 తేది) ఉదయం నెల్లూరు వస్తారు. రాత్రికి తిరిగి వెళ్ళిపోతారట, కార్యక్రమ విశేషాలేమీలేవు.

### స్టేట్ బ్యాంక్ లో దగాయత్నం

బారకాసులోని స్టేట్ బ్యాంకులో 31తేది మధ్యాహ్నం పెద్దదగాయత్నం జరిగింది. జిల్లాపరిశ్రమల కేంద్రం అటెండరు సి. హెచ్. కృష్ణమూర్తి ఈ దగాకు ప్రయత్నించాడు.

ఆరోజు అతడు బ్యాంకులో ఆఫీసు సిబ్బంది జీతాలడబ్బు 80 వేలు డ్రా చేయవలసి వుందట. ఈ విషయం తన స్నేహితులు ముగ్గురికి చెప్పి, తాను బ్యాంకు నుంచి బయటకు రాగానే తనకళ్ళలో కారంచల్లి డబ్బు పెరుక్కుని ఉడాయించమని చెప్పాడట. ఆ పథకానికి తగినట్లే వారు ఒక ట్యాక్సీ మాట్లాడుకుని బ్యాంకు బయట రెడీగా ఎదురు చూస్తుండినారు. అయితే ట్యాక్సీడ్రైవరు ఈ విషయం పసిగట్టి పోలీసుకు ఫోన్ చేయడంతో, డబ్బుతో ఉడాయించకముందే అందరూ కటకటాల వెనక్కు వెళ్ళిపోయారు. బ్యాంకునుంచి వేదాయపాళెందాక వదిలిపెడితే 1500 పందలరూపాయలు ఇస్తామని చెప్పారట ట్యాక్సీడ్రైవరుతో; దానితో అతనికి సందేహంకలిగి, విషయంరాబట్టి, పోలీసులకు చెప్పేశాడు.

కృష్ణమూర్తితో పాటు అతడి స్నేహితులు- పట్టు లక్ష్మయ్య (48) పట్టు శత్రువత్సలం (25) అబారపు హరి (30) లను పోలీసులు అరెస్టు చేశారు; క్రైం సి ఐ శ్రీ జేసుదాసు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### చెన్నూరు హత్యలు- ఐదుగురి అరెస్టు

చెన్నూరు జంటహత్యలకు సంబంధించి యల్లసిరి శ్రీనివాసులురెడ్డి వర్గానికిచెందిన మరి ఐదుగురిని అరెస్టుచేశారు. ఇంకా బెయిల్ మంజూరుకాలేదు.


ఈ హత్యలవిషయంలో ప్రభుత్వము, అధికారులు వ్యవహరిస్తున్న వైఖరిపట్ల నిరసన వ్యక్తచేస్తూ, శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాటైన పదజాలంతో విమర్శలుచేశారు. కేంద్రహోంమంత్రి శ్రీ బూటాసింగ్‌కుకూడా టెలిగ్రాం పంపారు.

### మరణాలు

1962 లోనే ఐ ఎ ఎస్ సంపాదించి కడప, చిత్తూరు జిల్లాల కలెక్టర్‌గా పనిచేసిన శ్రీ అన్నదేవుల రామచంద్రారెడ్డి

-7వ పేజీలో


# D. T. P. అప్రూవల్ సప్తగిరి కాలని - నెల్లూరు



## రు. 400-00 కే
## ప్లాటు పొందండి!

**400 మంది సభ్యులకు మాత్రమే అవకాశము కలదు.**

నెల 1-కి రు **400**/-లు చొప్పున **80** నెలసరి వాయిదాలు చెల్లించవలెను. ప్రతి నెల లక్కీ "డ్రా" కలదు. "డ్రా" లో గెలుపొందినవారు తదుపరివాయిదాలు చెల్లించనవసరములేదు. రు **1000**/-లు చెల్లించి మీకు నచ్చిన ప్లాటును రిజర్వుచేసుకొనవచ్చును. ఒకేసారి పైకము చెల్లించినచో రు **24000**/-లకే ప్లాటుపొందవచ్చును. ప్రతిప్లాటు సైజు **60'×40'=2400** చ. అ. స్థలము.

సప్తగిరి కాలని ప్లాట్లు, నెల్లూరు-మద్రాసు జి. ఎన్. టి. రోడ్డుకు సమీపములో, బైపాస్ రోడ్డును అనుకొని వేదాయపాళెం బస్టాండు, రైల్వేస్టేషన్, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయము మరియు గవర్నమెంటు హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్‌కు అతి సమీపముగా వున్నవి.

ప్రతిరోజు స్థల సందర్శనమునకు ఉ॥ 9 గం॥ నుండి మ॥ 12 గం॥ వరకు మా ఆఫీసు నుండి ఉచిత వాహన సౌకర్యము కలదు.

**31-5-89 తేది నుండి బుకింగ్ ప్రారంభం.**

వివరములకు : ప్రమోటర్స్ : ఫోన్ : **6729**

## జె. ఎల్. నారాయణ & న్యూ కంపెని

ఊర్వశి కాంప్లెక్స్ కాపువీధి, నెల్లూరు **524 001.**

హిమగిరి కాలని డ్రా 4-6-1989 జరుగును.

